


మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం | 26 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8


## సింగరేణి ఎన్నికలపై యాజమాన్యానికి హైకోర్టులో చుక్కెదురు

**కేసును డిస్మిస్ చేసిన హైకోర్టు ఎన్నికలకు లైన్ క్లియర్ అయినట్టేనా....?**

మంచిర్యాల, సెప్టెంబర్ 25 (మనం న్యూస్ ): సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు మార్గమం సుగమమైంది. రోజుకో మలుపు తిరుగుతూ అసలు ఎన్నికలు జరుగుతాయా లేదా అనే సమస్యకు ఒక పరిష్కారం వచ్చినట్లు అయింది. సింగరేణి ఎన్నికలపై యాజమాన్యానికి హైకోర్టులో చుక్కెదురైందని, యాజమాన్యం కేసును సోమవారం హైకోర్టు డిస్మిస్ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కోర్మి రాజ్ కుమార్ తెలిపారు .ఇక్కడ జరిగిన యూనియన్ సమావేశం లో ఆయన ముఖ్య అథితిగా పాల్గొన్నారు. సింగరేణిలో ఎన్ని కలు జరుపాలని ఏఐటీయూసీ హైకోర్టుకి వెళ్తే, హైకోర్టు ఎన్నికలు పెట్టాలని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఈ విషయంలో యాజమాన్యం మూడు సార్లు వాయిదా వేసి, చివరకు ఈ నెల 22న కోర్టును ఆశ్రయించిందనట్లు తెలిపారు. కోర్ట్ తీర్పును మిగతా 2లో..


# తాంత్రిక పూజల్లో కేసీఆర్ సిద్ధహస్తుడు



- మాట వినని సొంత పార్టీ నేతలు నాశనం కావాలని పూజలు చేస్తున్నారు
- గణేష్ మండపాల పేరిట ఒక్కో అసెంబ్లీకి రూ.3 కోట్లు పంపారు
- బిఆర్ఎస్‌లోకి పోయినోళ్లంతా తప్పు తెలుసుకుని మథనపడుతున్నారు
- ఎన్ని వేషాలేసినా...ఎంత ఖర్చు పెట్టినా.. మళ్లీ కెసిఆర్ అధికారంలోకి రావడం కల్ల
- గ్రూప్ వన్ పరీక్షల రద్దుకు ముమ్మాటికీ కేసీఆరే బాధ్యుడు
- నిరుద్యోగులకు క్షమాపణ చెప్పి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలి
- కులాల మధ్య కుంపట్లు పెట్టి కాంగ్రెస్ గెలవాలనుకుంటోంది
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ తాంత్రిక పూజల్లో సిద్ధహస్తుడని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఇతర పార్టీల నేతలనే కాకుండా తన మాట వినని సొంత పార్టీ నాయకులు కూడా నాశనం కావాలని కోరుకుంటూ ఇతర రాష్ట్రాలకు వెళ్లి క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపించారు. గణేష్ మండపాలకు తాయిలాల పేరుతో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3కోట్ల రూపాయలు అందిస్తూ యువతను బిఆర్ఎస్ వైపు ఆకర్షించేందుకు కుట్ర చేశారని దుయ్యబట్టారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని సోమవారం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్ద బండి సంజయ్ మొక్కలు నాటారు. అనంతరం

మిగతా 2లో..



## కారుణ్య నియామకపత్రం అందించిన మేయర్ సునీల్ రావు

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రణయ్ అనే ఉద్యోగికి కారుణ్య నియామక పత్రాన్ని సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అందజేశారు. గతంలో నగరపాలక సంస్థ లో బిల్ కలెక్టర్ గా పని చేసిన ప్రకాష్ బాబు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. దీంతో నగరపాలక సంస్థ కారుణ్య నియామకం కింద అతని కుమారుడు ప్రణయ్‌ని వార్డు ఆఫీసర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని మేయర్ యాదగిరి సునీల్ రావు అందజేసి, సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని ప్రకాష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ స్వరూపరాణి, సూపరింటెండెంట్ బాబు రావు పాల్గొన్నారు.

# అధికారపక్ష నేతల అవినీతి అక్రమాలకు లెక్కలేదా...?




- బిజెపి నేతలపై ఇడి, ఐటి దాడులు ఎందుకు జరుగవు..?
- టిఎస్‌పిఎస్సీలో పారదర్శకత లోపిస్తే సిఎం, మంత్రులు ఏం చేస్తున్నారు..?
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

2 లో

## తాంత్రిక పూజల్లో

# కేసీఆర్ సిద్ధహస్తుడు

మొదటి పేజీ తరువాయి..

బిజెపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఎన్ని వేషాలేసినా.. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా అధికారంలోకి రావడం మాత్ర కల్ల అని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్ధతుతో బిజెపి ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దళిత బంధు, బీసీ బంధు ఇస్తామంటూ బిజెపి సహా ఇతర పార్టీల నేతలను కూడా బీఆర్ఎస్ లోకి వచ్చేలా కెసిఆర్ ఆశ పెడుతున్నారన్నారు. గ్రూప్ వన్ పరీక్షల రద్దుకు ముమ్మాటికీ కేసీఆర్ బాధ్యత వహించి నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి లక్ష రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, అలాగే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కో నిరుద్యోగికి లక్షా 60 వేల నిరుద్యోగి భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేసీఆర్ కు ఓట్లు అడిగే హక్కే లేదని, నిరుద్యోగులు క్షమించబోరన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కులాల మధ్య కుమ్ములాటలు పెట్టి గెలవాలని చూస్తోందన్నారు. కాంగ్రెస్ నుండి గెలిచే వాళ్లంతా కేసీఆర్ కు ఏటీఎం మిషన్ లాంటివాళ్లేనని, ఎప్పుడంటే అప్పుడు వాళ్లను బీఆర్ఎస్ లోకి తీసుకోవడం ఖాయమన్నారు.

### మచ్చలేని మోడీ పాలనను ప్రతిపక్షాలు ఓర్వడం లేదు...

చిట్టచివరి వ్యక్తిదాకా ప్రగతి ఫలాలు అందాలని దీన్ దయాళ్ చెప్పిన మాటలను అక్షర సత్యాలుగా అమలు చేస్తూ అవినీతి మరక లేకుండా జనరంజకంగా పాలిస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని సంజయ్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, బిఆర్ఎస్ వంటి మోసపూరిత ప్రాంతీయ పార్టీలన్నీ ఏకమై మోదీపై దుష్ప్రచారం సాగిస్తున్నాయన్నారు. అయినా వెనుకంజ వేయకుండా నమ్మిన సిద్ధాంతం కోసం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బాటలో నడుస్తూ వ్యక్తి స్వేచ్ఛ, ప్రజా స్వామ్యాన్ని గౌరవించేదే రామరాజ్యం అని నిరూపిస్తూ ధర్మబద్ధ పాలన కొనసాగిస్తున్న నరేంద్రమోదీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ నిజమైన వారసుడని కొనియాడారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పాటు పడాలని, మోదీ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అందేలా చూడాలని సూచించారు.

### కరీంనగర్‌లో చిల్లర రాజకీయాలు కొనసాగుతున్నాయి..

కరీంనగర్ లో చిల్లర రాజకీయాలు కొనసాగుతున్నాయని, అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో డబ్బుల ఆశ చూపి ఇతర పార్టీల నాయకులను బీఆర్ఎస్ లోకి లాగుతున్నారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. దళిత బంధు, బీసీ బంధు పైసలిస్తామని ఆశ చూపి లొంగదీసుకోవాలనుకుంటున్నారన్నారు. ఆత్మగౌరవం ఉన్నోళ్లు, ధర్మం కోసం పోరాడే వాళ్లు మళ్లీ బీజేపీలోకి వస్తారని, కొందరు ఇప్పటికే తమ తప్పును తెలుసుకుని వచ్చేందుకు సిద్ధమవుతున్నారని వెల్లడించారు.

## సింగరేణి ఎన్నికలపై యాజమాన్యానికి

# హైకోర్టులో చుక్కెదురు

మొదటి పేజీ తరువాయి..

రిజర్వ్ లో పెట్టి యాజమాన్యం వేసిన కేసును డిస్మిస్ చేసిందని , దాంతో ఈనెల 27 న హైదరా బాద్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ (సెంట్రల్ ), ఆఫీసులో అన్ని కార్మికసంఘాలు, యాజమాన్యం ఎన్నికల విషయంలో చర్చించనున్నాయన్నారు. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కు ఈ విషయం తో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం తప్ప వేరే అవకాశం లేదని , కావున అన్ని కార్మికసంఘాలు కలిసి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్మికులు విసిగి వేసారి పోయి ఉన్నారని , రాజకీయం జోక్యం ,నిర్బంధాలతో కార్మికులు కూడా సింగరేణిలో ఎన్నికలను కోరుకుంటున్నారని, సింగరేణి యాజమాన్యం కూడా ఎన్నికలు జరుపడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్, ఏరియా కోశాధి కారి నాగభుషణం, ఆర్‌కేఎంటి పిట్ సెక్రటరీ మర్రి సందీప్, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ నల్లపు సతయ్య , ఐ.కే.-1 ఏ పిట్ సెక్రటరీ నవీన్ రెడ్డి, బదిలీ వర్కర్స్ ఏరియా ఇంచార్జ్ కేశ రవితేజ పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు



ఇల్లందకుంట మనం న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ మంటపాల వద్ద మహా అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. అన్ని దానాలకెల్లా అన్నదానం గొప్పదని ఆ ఆదిదేవుని సన్నిధిలో భుజించడం మహాభాగ్యమని మంటప నిర్వాహకులు తెలిపారు. శ్రీరాములపల్లి గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ శివరుద్ర యూత్ అసోసియేషన్ ముదిరాజు అసోసియేషన్, లక్ష్మాజిపల్లి లో గణేష్ ఉత్సవ సమితి, మల్యాల లో వినాయక ఉత్సవ సమితి, సిరిపేడులో ఏకదంతా ఉత్సవ సమితి ,టేకుర్తిలో ఆదిదేవ ఉత్సవ సమితి ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం,స్మశానవాటిక ప్రారంభం

ఇల్లందకుంట మనం న్యూస్: మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో సుమారు 17లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని, 12లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన స్మశానవాటికను సోమవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ కనుమల్ల విజయగణపతి లు కలిసి ప్రారంభించారు. స్మశాన వాటిక లోని శివుని విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ కలాల రాజిరెడ్డి కుటుంబసభ్యులు వారి తండ్రి జ్ఞాపకార్థంగా సొంత ఖర్చులతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలాల రాజిరెడ్డి, ఎంపీటీసీ ఎక్కటి సంజీవరెడ్డి,



ఉపసర్పంచ్ ,వార్డు సభ్యులు ,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారపక్ష నేతల అవినీతి, అక్రమాలకు లెక్కలేదా..?

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): తాము అధికారంలోకి వస్తే అవినీతి లేని పరిపాలన అందిస్తామని అనేక సార్లు ప్రగల్భాలు పలికిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రం అధికారపక్షంలోని నాయకులు ఎంత అవినీతి అక్రమాలకు పాల్పడ్డా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, ప్రతిపక్షాలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇడి, ఐటి దాడులు చేయిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. అధికార పక్ష నేతలు ఎంత అవినీతి, అక్రమాలకు పాల్పడ్డా లెక్క లేదా..? అని ప్రశ్నించారు. సోమవారం కరీంనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ అన్ని రంగాల వ్యవస్థలను ధ్వంసం చేస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఇటీవల నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని పిలవకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. నూతన పార్లమెంటు భవనంలో మహిళా బిల్లు ప్రవేశపెట్టి గొప్పలు చెప్పుకుంటుందని, మహిళా బిల్లును ఆనాటి సిపిఐ ఎంపీ గీతా ముఖర్జీ 1996లో పార్లమెంటులో బిల్లు పెట్టిందని గుర్తు చేశారు. 2008లో రాజ్యసభ ఆమోదించిందని, అప్పటినుండి అనేక అడ్డంకులు వచ్చి ఆ బిల్లు నిలిచిపోయిందన్నారు. ఆ బిల్లుకు ఎలాంటి మార్పులు చేర్పులు చేయకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో ఆమోదించి మహిళలను తామే ఉద్ధరించామని గొప్పలు చెప్పుకుంటోందని చాడ విమర్శించారు. 2024 లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలు కాదని, దేశవ్యాప్తంగా కులాల జనగణన జరగలేదని 75 సంవత్సరాల తర్వాత దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇతర కులాల జనాభా పెరిగిపోయిందన్నారు. జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కావాలని వారంతా కోరుతున్నారని 2021 లోనే జనాభా లెక్కలు చేయాల్సి ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన మోడీ ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి తప్ప ఏ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. బిజెపి పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ధ్వంసం అవుతున్నాయని, కార్మిక హక్కులు కాలరాయపడుతున్నాయని, దేశంలో మతోన్మాదం పెరిగిపోయిందని విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నాయని ఫెడరల్ వ్యవస్థకు భిన్నంగానే మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్రం రాష్ట్రాలను సమన్వయ పరిచేది పోయి రాష్ట్రాల హక్కులను హరిస్తూ రాష్ట్రాలపై పెత్తనం చెలాయించాలని చూస్తుందన్నారు. జమిలి ఎన్నికలు అంటూ ఇప్పుడు వాటి చుట్టూ తిరుగుతుందని, జమిలి ఎన్నికలు పోయి యదార్థ స్థితిలోనే ఎన్నికలు జరగనున్నాయని వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వచ్చిందని ఎన్నికల ప్రక్రియలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు కసరత్తులు ముమ్మరం చేస్తుండగా, బిజెపి మాత్రం అంతర్మదనంలో పడిపోయిందన్నా రు. రాష్ట్రానికి అక్టోబర్ 1న మోడీని తీసుకు వస్తున్నామని చెప్పుకుంటుంది తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, ఎన్నికల కోలాహలంలో అన్ని పార్టీలు ఉన్నాయే తప్ప దేశంలో రాష్ట్రంలో ప్రజల సమస్యలు, వారి బతుకులు ఏంటి అని ఆలోచించకపోవడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ చాలా దిగజారిపోయిన పద్ధతిలో ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులు గతంలో పరీక్షలకు సిద్ధమైతే అప్పుడు పరీక్షలు రద్దు చేసిందని, తిరిగి ఈ మధ్యకాలంలో పరీక్షలు రాస్తే వాటిలో అనేక లోపాలు ఉన్నాయని కోర్టు రద్దు చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. లోపభూయిష్టంగా టిఎస్పీఎస్సీ ఉంటే సిఎం, మంత్రులు ఏం చేస్తున్నారని వెంకటరెడ్డి ప్రశ్నించారు. లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకుల బ్రతుకులు బజారున పడ్డాయని వారంతా ఎన్నో రోజులుగా కష్టపడి చదివి, కోచింగులకు వెళ్లి, అప్పుల పాలై పరీక్షలు రాస్తే అది కాస్త రద్దవడం భాదాకరమని,దీంతో వారంతా నిరాశ నిస్పృహల్లో ఉండి ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న సీఎం కేసీఆర్ వారికి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంలో ఘనుడని వాటికి తామేం అభ్యంతరం చెప్పడం లేదని, అనేక పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అందడం లేదని దళిత బంధు పథకం ఎవరికి ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలు అసలైన అర్హులకు పేదరికంలో మగ్గుతున్న వారికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందించాలే తప్ప అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తలకు కాదని సూచించారు. రైతు బంధు విషయంలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయం చేసే వారికి రైతు బంధు అందకుండా, బడా బాబులకు మాత్రమే అందిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడం మూలంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ,పీ ఆర్ సి పెంచి అంగన్వాడీ ఉద్యోగులపై చిన్న చూపు చూడడం సరైనది కాదన్నారు. గత కొంతకాలంగా వారు సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవడం సరైంది కాదని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అలాగే ఆరోగ్య శాఖలో పనిచేసే రెండవ జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేసే వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని చాడ వ్యాఖ్యానించారు.

ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ప్రభుత్వ పరిపాలన ఉండాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించగా తప్పదని చాడ వెంకటరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, అందే స్వామి, టేకుమల్ల సమ్మయ్య, గూడెం లక్ష్మి, బండ రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, పిట్టల సమ్మయ్య, పైడిపల్లి రాజు, మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు న్యాయం

## కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు రమ్యారావు

కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నేత రమ్య రావు రేగులపాటి అన్నారు. సోమవారం నగరంలోని టవర్ సర్కిల్‌లో ఆమె కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారం చేసుకుంటున్న నిరుపేదలకు ఇటీవల తెలంగాణ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ, పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించిన అభయ హస్తం పథకాలతో పాటు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువ వికాసం కార్యక్రమాల గ్యారెంటీ కార్డులనందిస్తూ వీధి వీధి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమ్యారావు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలు పేదలకు వచ్చాయన్నారు. ఇప్పుడున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ కూడా నిరుపేదలకు అందడం లేదన్నారు. ప్రజలు తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ తో పాటు రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిచి కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమనిరమ్యారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో



కాంగ్రెస్ నాయకులు సంతోష్, కమలాకర్, రియాజ్, అన్నపూర్ణ, లక్ష్మి, పద్మ, స్వప్న, రాజేశ్వరి, మల్లమ్మ, మంగ, జ్యోతి, రాధ, కీర్తి, అరుణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు విరాళమందించిన కౌశిక్ రెడ్డి



జమ్మికుంట రూరల్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పలు వినాయక మండపాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు మండపాలను సందర్శించారు. గ్రామంలోని మడిపల్లి గ్రామంలో నెలకొల్పిన తొమ్మిది వినాయక మండపాలకు ఐదు వేల రూపాయల చొప్పున విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు బండి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు పర్లపెల్లి రమేష్, నేరెళ్ల వెంకన్న, వోల్లాల శ్రీనివాస్ గౌడ్, చింతల శ్రీకాంత్, వార్డ్ మెంబర్లు పసరగొండ శ్రీనివాస్, బండి రవీందర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మహమ్మద్ రహమాన్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు, కౌశిక్ రెడ్డి సైనిక దళం వ్యవస్థాపకులు బండి నాగరాజు పాడి కౌశిక్ రెడ్డి సైనిక దళం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## సామూహిక కుంకుమార్చనలు నిర్వహించిన మహిళలు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 25 మనం న్యూస్ ః గణనాథుడి కృప కటాక్షాలు ప్రలందరిపై ఉండాలన్నారు. సుల్తానా బాద్ పట్టన స్వప్నకాలనీ ప్రజలు,సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో గల స్వప్నకాల నీలో ఘనంగా నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు.సోమవారం స్వప్నకాలనీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద 50 మంది మహిళలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పురోహితులు రామ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో సహస్ర కుంకుమార్చనలు చేసారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మతు చేపట్టాలి

### అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత




మంథని,సెప్టెంబర్ 25 మనం న్యూస్ ః మంథని నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తులు చేయాలని కోరుతూ మంథనిలో జరిగిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ కు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షు డు ఐలి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మంథని- కాటారం ,మంథని- ఖమ్మంపల్లి రహదారులపై ఓవర్‌లోడ్‌తో లారీలు నడవడం వల్ల రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని,ఈ రహదారులలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు రహదారుల మరమ్మతుల చేపించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వర్షాకాలం కావడంతో రోడ్లపై ఏర్పడ్డ గుంతల్లో నీరు నిలవడంతో ద్విచక్ర వాహనాలు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నాయని వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని రహదారుల మరమ్మతులు వెంటనే చేపించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

### రూరల్ ఏసిపి కరుణాకర్ రావు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః గణేష్ నవరాత్రుల అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలోజరుపుకోవాలని రూరల్ ఎసిపి కరుణాకర్‌రావు సూచించారు. ఎల్ఎండి పోలీస్ స్టేషన్ లో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటోన్న భక్తులు నిమజ్జనం రోజున కూడా తగు నిబంధనలు, సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతా వరణంలో సంయమనంతో వ్యవహరించాలన్నారు. ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ఊరేగింపు, నిమజ్జనంలో గొడవలు, అల్లలు జరగకుండా పూర్తి బాధ్యత వహించాలని, పోలీస్ సిబ్బందికి సహకరించాలని, మండపాల వద్ద కానీ నిమజ్జనంలో కానీ ఏదైనా గొడవలు జరిగినట్లయితే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై ప్రమోద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గణేష్ మండ పాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 25 మనం న్యూస్ ః లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం రేకుర్తి కంటి డాక్టర్లచే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షురాలు వీరగోని సుజాత రమేష్‌గౌడ్ ప్రారభించారు. ఈ పరీక్షలకు చుట్టు ప్రక్కల 9 గ్రామాల నుండి సుమారు 150 మందికి పైగా ప్రజలు కంటి పరీక్షలు చేయించుకోగా అందులో 40 మందికి ఉచితంగా కంటి శుక్లాల చికిత్స నిమిత్తం రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రికి బస్సులో పంపించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి,దీకొండ భూమేష్‌కుమార్,పోచంపల్లి పోచమల్లు,కొమురవెల్లి చ క్రధర్,సర్పంచ్ వీరగోని సుజాత రమేష్‌గౌడ్,ఎంపిటిసి పులి అనూష,సెక్రటరీ ప్రశాంత్,సందీప్ ఉపసర్పంచ్ మధు,వార్డు సభ్యులు మరియు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మొత్తం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

### జిల్లా డిఇడి, బిఇడి అభ్యర్థుల సంఘం

మంచిర్యాల, సెప్టెంబర్ 25 (మనం న్యూస్ ) : ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 13వేల500 పోస్టులను భర్తీ చేయాలని జిల్లా డిఇడి, బిఇడి అభ్యర్థుల సంఘం డిమాండు చేసింది. సోమావారం మంచిర్యాల పట్టణం వీధులగుండా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఊరేగింపుగా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి అక్కడ నిరసన దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు శ్రీనివాస్, గణేష్‌లు మాట్లాడుతూ తామందరం డి.ఎస్.సి. అభ్యర్తులమని, గత ఆరేళ్ళుగా టీచర్ ఉద్యోగమే లక్ష్యంగా రాత్రి, పగలు కష్టపడి ప్రిపేర్ అవుతున్నామన్నారు. అసెంబ్లీ సాక్షిగా దాదాపు 13,500 ఉపాధ్యాయ పోస్టు ఉన్నట్లు గణాంకాల ప్రకారం ప్రకటించారని , కానీ ఇపుడు కేవలం 5వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వడం ఆందోళనలకు గురి చేసిందన్నారు. జిల్లా విషయానికి వస్తే 113 పోస్టులు మాత్రమే ఉన్నట్లు వెల్లడించడం సరి కాదన్నారు. పలు పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్‌లు లేరని తెలిపారు. మొత్తం 13వేల500 పోస్టులను భర్తీ చేస్తే జిల్లాలో కూడా మొత్తం ఖాళీలు భర్తీ అవుతాయన్నారు. అనంతరం మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ దరఖాస్తు సమర్పించారు.

## పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి




మంథని,సెప్టెంబర్ 25 మనం న్యూస్ ః ఇటీవల కురిసన వర్షాలు,వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పెద్దపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ముసుకుల సురేందర్ రెడ్డి మంథనిలో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. మంథని,ముత్తారం మండలాల్లోని మంథని, గుంజపడుగు, విలోచవరం, పోతారం, ఉప్పట్ల, ఖానాపూర్, కాన్సాయిపేట, ఆరేంద, మల్లారం ,నాగపల్లి,అడవి సోమనపల్లి,గోపాల్పూర్,చిన్న ఓదాల, ఓడేడు, కాల్వశ్రీరాంపూర్,ఖమ్మంపల్లి గ్రామాల్లో సుమారు 1500 ఎకరాల పంట భూముల్లో ఇసుకమేటలు పెట్టడం పోతకు గురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరదల వల్ల నష్టపోయిన రైతుల,పంటల వివరాలు సేకరించడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీట మునిగిన గ్రామాలను సర్వే చేసి రైతులకు పంట నష్టపరిహారం కింద ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# మాకు ఉద్యోగ భద్రత కల్పించండి

## మోడల్ స్కూళ్ల హెచ్‌బిటి ఉపాధ్యాయులు



మంచిర్యాల, సెప్టెంబర్ 25 (మనం న్యూస్ ) : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంచిర్యాల తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్‌లో విధులు నిర్వహిస్తోన్న గంటల ఆధారిత ఉపాధ్యాయులు (అవర్లీ బేస్డ్ టీచర్స్) డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ వద్ద మోడల్ స్కూల్ గెస్ట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, నరేష్,వనిత ,తిరుపతిల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుంచి అవర్లీ బేస్డ్ టీచర్స్‌గా గంటల ప్రాతి పదికగా పనిచేస్తున్నామని, గంటకు 182 రూపాయల వంతున చెల్లిస్తున్నారని, దసరా, సంక్రాంతి తదితర సెలవుల్లో పూర్తి నెల వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సెలవుల రోజులను కట్ చేసి వేతనంలో కోత విధించడం న్యాయం కాదన్నారు. పండుగల సెలవులు, ఇతరసెలవులతో సంబంధం లేకుండా మిగతా వారికి ఇస్తున్నట్లు గానే పూర్తి నెల వేతనాలు ఇవ్వాలని వారు కోరారు. తమ శ్రమకు తగిన వేతనం మినిమం టైం స్కేల్ చెల్లించాలని, 12 నెలల పూర్తి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత జూన్, నుంచి సెప్టెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, గంటల ఆధారిత ఉపాధ్యాయుల నుంచి కాంట్రాక్టు బేస్డ్ గా మార్చాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అయిలయ్య, పవన్, సరిత, శ్రీలత, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో గణనాథునికి నైవేద్య పూజ

### ఆ భగవంతుని దీవెనలు అందరిపై ఉండాలి

### ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్,సెప్టెంబర్ 25 మనం న్యూస్ : తొమ్మిది రోజులపాటు నిత్య పూజ్యుల అందుకునే ఆ గణనాథుని దీవెనలు అందరిపై ఉండాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి అన్నారు. నవరత్రోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్‌లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు భాగంగా సోమవారం విఘ్నేశ్వరునికి 101 నైవేద్య ప్రసాదాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విచ్చలవిడిగా యువత విద్యార్థులు చెడు వేసినాలకు బానిసలుగా మారుతున్నారని వాటి నుంచి వారిని కాపాడేందుకు అధ్యాత్మిక తోనే సాధ్యమవుతుందన్నారు. కేవలం చదువులకే విద్యార్థులను పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంపై అవగాహన లేకపోతే ఎంత చదువు చదివినా అర్థం లేకుండా పోతుందన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మా పండుగలు యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పేందుకే ప్రతి ఏటా పాఠశాలలో నవరత్రోత్సవాలను



నిర్వహిస్తున్నామని అన్నారు. పూజారి కూడా రమేష్ శర్మ విద్యార్థులచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వచ్ఛతలో భాగస్వాములు కావాలి

### పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### గర్రెపల్లి సర్పంచ్ వీరగోని సుజాత రమేష్‌గౌడ్

సుల్తానాబాద్,సెప్టెంబర్ 25 మనం న్యూస్ : స్వచ్ఛతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గర్రెపల్లి గ్రామ సర్పంచ్ వీరగోని సుజాత రమేష్‌గౌడ్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో సర్పంచుల మండల ఫోరమ్ అధ్యక్షురాలు వీరగోని సుజాత రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వచాతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గర్రెపల్లి బస్టాండ్ కామ్యూనిటీ టాయిలెట్స్



వద్ద శ్రమ దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని రోడ్లపై చెత్త చెదారం వేయకుండా విధిగా గ్రామస్థులు అందరూ సహకరించాలని అన్నారు. గ్రామంలో చెత్త పేరుకు పోతే వాతావరణం కలుషితమై రుగ్మతలు దరిచేరుతాయని ప్రతి ఒక్కరు తమ పరిధిలో పరిశుభ్రంగా ఉంచుకుంటే తద్వారా గ్రామం పూర్తిగా పరిశుభ్రంగా ఉండి ఎలాంటి రుగ్మతలు తరిచేరవని అలాగే ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉండేందుకు స్టీల్ గిన్నెలు గ్లాసులు కప్పులు వాడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పులి అనూష,ఉపసర్పంచ్ అలవేణి మధు, సెక్రెటరీ ప్రశాంత్,కారోబార్ వెంకన్న,సందీప్,వార్డు సభ్యులు నరేష్, మల్లయ్య, అంజి,ఆటో యూనియన్ సభ్యులు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు హౌసింగ్ లోన్ వడ్డీని సవరించి చెల్లించాలి



మంచిర్యాల, సెప్టెంబర్ 25 (మనం న్యూస్ ): సింగరేణి కార్మికులు చెల్లించే హౌసింగ్ లోన్ వడ్డీని సవరించి చెల్లించాలని డిమాండ్ చేస్తూ, సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఏరియా లోని వివిధ గనులు, డిపార్ట్మెంట్లలో హౌసింగ్ లోన్ తీసుకుంటూ పనిచేస్తున్న ఉద్యోగుల సంతకాలను సేకరించి మెమోరాండంతో పాటు సమర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ , ముస్కే సమ్మయ్య మాట్లాడతూ, 10 లక్షల కు వడ్డీ లేని రుణాన్ని కార్మికులకు చెల్లిస్తున్నామని డంకా భజాయించి చెప్పుతున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోవడమేనా అని ప్రశించారు. కార్మికులు చెల్లిస్తున్న వడ్డీ సుమారుగా 10 లక్షలకు రూపాయలు, 85000 వేలుగా ఉందని, కార్మికులకు మాత్రం సుమారుగా 30 వేల నుండి 50 వేల వరకు మాత్రమే యాజమాన్యం చెల్లిస్తుందన్నారు. బ్యాంకు వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ పద్ధతిలో దినదినం గణనీయంగా పెరుగుతున్నాయని, అందువల్ల 10 లక్షలకు ఎంత అయితే ఆర్.బి.ఐ అంత వడ్డీ రేటు ఉంటుందో అంత కార్మికులకు చెల్లించాలని, లేనట్లయితే ఈ స్కీంకు అర్థమే లేదన్నారు. అందువల్ల కార్మికులు 10 లక్షలకు ఎంత వడ్డీ చెల్లిస్తే సీలింగ్ లేకుండా అంత చెల్లించాలని డిమాండ్ చేయుచున్నమన్నారు . ఈ కార్యక్రమంలో ఇంకా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా ,ఎస్ ఆర్పి ఓసిపి గౌరవాధ్యక్షుడు బద్రి బుచ్చయ్య, ఓసిపి ఫిట్ అసిస్టెంట్ కార్యదర్శి నల్లపు సత్తయ్యలు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు ఎయిమ్స్‌లో వైద్య సౌకర్యాలు కల్పించాలి

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

మంచిర్యాల, సెప్టెంబర్ 25 ( మనం న్యూస్ ): సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఎయిమ్స్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్‌లోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అలాగే కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు మన్సుఖ్ మాన్డవ్య కు ఈ మెయిల్ ద్వారా వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా వేణు మాధవ్ మాట్లాడుతూ, మేడ్చల్-మల్కాజ్ గిరి, యాదాద్రి-భువనగిరి జిల్లాల లో దాదాపు 10వేల మంది విశ్రాంత కార్మికులు పదవి విరమణ పొంది వారి కుటుంబ సభ్యులతో నివసిస్తున్నారని తెలిపారు. సింగరేణి యాజమాన్యంకు వారు 40వేల రూపాయలు చెల్లించి కాంట్రి బ్యూటరీ పోస్ట్ మెడికేర్ కార్డ్ ద్వారా రిటైర్డ్ ఉద్యోగ దంపతులకు ఎనిమిది లక్షల రూపాయల వైద్య సౌకర్యం కొన్ని ఒప్పంద ఆసుపత్రులలో వైద్యం స్వీకరిస్తున్నారన్నారు. ఈ ఆసుపత్రులు స్థిర నివాసంకు దూరంగా ఉండటం వలన అత్యవసర స్థితి లో అధిక రవాణా ఖర్చులు భరించవలసివస్తుందని




తెలిపారు. కావున ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో ప్రత్యేకంగా అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు టి.ఉమాకర్, బి.బానయ్య, జి.పార్థసారథి,ఎం. మధునయ్య, ఎస్.లక్ష్మీ నారాయణ, టి.రాజ్ కుమార్, జి.కనకయ్య, రామ రాజు, నరసింహ రావు, ప్రతాప్ సింగ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమ్మె ప్రారంభం

### అంబేద్కర్ చౌక్ వద్ద మానవహారం

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): తమ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశావర్కర్లు సోమవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజులమాట్లాడుతూ ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. గత 18 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో ఆరోగ్య కార్యకర్తలుగా ప్రజలకు సేవలందిస్తోన్న దాదాపు 28 వేల మంది ఆశ వర్కర్లకు ఇప్పటికీ పనికి తగిన పారితోషకాలు అందించడం లేదన్నారు. పారితోషకాలు లేని అనేక రకాల పనులు , సర్వేలు చేయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. ఆశ వర్కర్ల సేవలను గుర్తించి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రశంసించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆశాల సమస్యలను పరిష్కరించడంలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆశ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే రాబోయే రోజుల్లో సమ్మెను ఉధృతం చేస్తామని, డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి జయశీల , చంద్రకళ , లత , రాణి , లావణ్య , శాంత , కస్తూరి , రుచిత , పద్మ , హేప్సి , రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సమావేశంలో పలు తీర్మాణాలకు ఆమోదం



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 25(మనం న్యూస్ ): స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య అధ్యక్షతన జరిగిన ఈ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పలు తీర్మాణాలు ఆమోదించారు. ఈ సమావేశములో కార్మికులకు సబ్బులు, నూనెలు, ఖాకీ దుస్తులు అందించుట, ఇటిక్యాల ఏరియాలో బస్తీ దవాఖాన ఏర్పాటుకు స్థల పరిశీలన, తాగునీటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు మరమత్తులు చేయుటకు పైప్ లైన్, బోర్ వెల్ మెటీరియల్ కొనుగోలు గురించి చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ కల్లేడ రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ ,కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

# మంథనిలో మహనీయుల విగ్రహాలకు ఘన నివాళి

- మహనీయుల స్పూర్తితో ప్రజా ఆశీర్వాదయాత్ర షురూ
- ప్రారంభమైన ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ పాదయాత్ర
- బారీ కన్వాయ్‌తో ముత్తారం తరలిన బిఆర్ఎస్ శ్రేణులు





మంథని,సెప్టెంబర్ 25 మనం న్యూస్ ః బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర సోమవారం ప్రారంభం అయింది. మంథనిలోని రాజగృహ నుంచి బయలు దేరిన ఆయన ముందుగా రావుల చెరువుకట్ట విశ్వబ్రాహ్మణ వీధిలోని హనుమానఖ్ ఆలయంలో ప్రతిష్టించిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంథనిలో ఏర్పాటు చేసిన మహనీయుల విగ్రహాలకు ఎంపి బొర్ల కుంట వెంకటేష్‌నేత,రామగుండం ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్,భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్,మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. మహనీయుల స్పూర్తితో నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. మంథని నుంచి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులతో ముత్తారంలో చేపట్టిన ప్రజా ఆశీర్వా దయాత్రకు బారీ కాన్వాయ్‌తో బయలు దేరారు. ముత్తారం మండల కేంద్రం లో ప్రజా ఆశీర్వాద యాత్రను ప్రారంభించి నియోజకవర్గంలోని ఆయా మం డలాల్లో 15 రోజుల్లో 311 కిలోమీటర్లు కొనసాగించనున్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్‌లో విజయవంతంగా రోబోటిక్ మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా కేంద్రం లోని రెనే హాస్పిటల్ లో రోబోటిక్ మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సను సోమవారం విజయవంతంగా నిర్వహించారు. ఆస్పత్రి చైర్మన్, సీనియర్ ఆర్థోపెడిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ బంగారి స్వామి ఆధ్వర్యంలో ఎల్కటూరి లక్ష్మి అనే మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారి స్వామి మాట్లాడుతూ ఇంత కాలం రోబోటిక్ సర్జరీ అంటే కేవలం హైదరాబాద్ లోనే అన్న సంప్రదాయానికి ముగింపు పలికి సామాన్యునికి కూడా అధునాతన వైద్యం అందుబాటులోకి తేవాలన్న తమ లక్ష్యం నెరవేరిందన్నారు. రోబోటిక్ సర్జరీ ద్వారా పేషంట్ కి ఎంతో మేలు చేకూరుతుందని, ఈ సర్జరీ ద్వారా తక్కువ రక్త స్రావం, చిన్న గాటు, ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం తక్కువని తెలిపారు. తక్కువ సమయంలో పేషంట్ రికవరీ లాంటి ఎన్నో ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స లో డా.బంగారి స్వామి గారి తో పాటు వైద్యులు సుధీర్ ద్వారక నాయుడు, మునీష్, దామోదర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలి సారి ఇలాంటి శస్త్ర చికిత్స ను విజయవంతంగా నిర్వహించిన బంగారి స్వామిని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రజనీ ప్రియదర్శిని, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రా చారి, డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, డాక్టర్ దినకర్, డాక్టర్ దీక్షిత్ బొజ్జలు అభినందించారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంత శాంతియుతంగా జరుపుకోవాలి: సీఐ కిషోర్



ఇల్లందకుంట మనం న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణ లో మండలం లోని వివిధ గ్రామాల్లోని గణేష్ మండప నిర్వాహకులతో సీఐ కిషోర్ ,ఎస్సై రాజకుమార్ లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ,మద్యం సేవించరాదని, డీజేలకు పర్మిషన్ లేదని తెలిపారు. ఏమైనా ఘర్షణలు జరిగినట్లయితే గణేష్ మండప నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ఊరేగింపు సమయంలో ఇతరులకు ఇబ్బంది కలగకుండా నడుచుకోవాలని ,నిమజ్జన సమయంలో చెరువు వద్ద గాని వాగు వద్ద గాని చిన్న పిల్లలు తీసుకెళ్లవద్దని తోపులాట జరుగకుండా నెమ్మదిగా నిమజ్జనం చేయాలని ,చెరువు,వాగులలో లోతు అయిన ప్రాంతంలోకి వెళ్లకూడదని గణేష్ మండప నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది ,18 గ్రామాల గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# చెడిపోయి అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



ముత్తారం,సెప్టెంబర్ 25 మనం న్యూస్ ః సోమవారం మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంథని నియోజకవర్గంలోని ఇసుక రీచ్ ల వలన నియోజకవర్గ వ్యాప్తంగా బారీ లారీలు ఎక్కువ మొత్తంలో ట్రాక్టర్‌లు ఇసుకను తరలిస్తూ ప్రధాన రహదారులను చిద్రం చేస్తున్నాయి. మంథని మీదుగా కాటారం వెళ్ళే రహదారి,మంథని మీదుగా ఓడేడు వెళ్ళే రహదారి,మంథని మీదుగా ఖమ్మంపల్లి వేళ్ళే రహదారి పూర్తిస్థాయిలో ధ్వంసం అయింది. అదేవిధంగా మంథని మీదుగా పెద్దపల్లి వెళ్ళే రహదారి సెంటినరీకాలనీ ప్రాంతంలో తీవ్రంగా చెడిపోయిన,ఫలితంగా వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన వాహనాల నష్టం జరుగుతున్నది. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ప్రాణాలను అరచేతులో పెట్టుకుని నడుపుతున్నారు. విలువైన వృదా అవుతున్నది. వాహనదారుల భద్రత ప్రమాదంలో పడింది. యాక్సిడెంట్లసంఖ్యా విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా వర్షాకాలం కావడం వలన సమస్య తీవ్రంగా ఉన్నది. కావున ఇట్టి విషయమై వెంటనే స్పందించి సదరు రహదారులను వెంటనే మరమ్మత్తు చేయించి ప్రజలకు,వాహనదారులకు సౌకర్యవంతంగా చేయించగలరని విజ్ఞాపన, అదే విధంగా రోడ్డు కెపాసిటి ని మించి నడుస్తున్న బారీ వాహనాలను నిరోదించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మూస్కులు సురేందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రవి,కంటి సతీష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,ముత్తారం మండలాధ్యక్షులు దొడ్ల బాలాజీ,మాజీ సర్పంచులు చంద్రు రాజమల్లు,నాగుల రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, మోహన్ యాదవ్,ఎస్సీ సెల్ మంథని డివిజన్ ఉపాధ్యక్షులు మంథని సమ్మయ్య, మంథని మండల ఎస్సీ సెల్ మంథని డివిజన్ ఉపాధ్యక్షులు మంథని సమ్మయ్య, మంథని మండల ఎస్సీ సెల్ కార్యదర్శి అక్కపాక సదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు మంథని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ఎక్కిన బండి



### అసెంబ్లీ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన

### మూడువందల గణపతి మండపాల సందర్శన

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్నారు. గత రెండు రోజులుగా బైక్‌పైన తిరుగుతూ రెండు రోజుల్లో దాదాపు మూడు వందలకు పైగా గణపతి మండపాలన సందర్శించారు. సోమవారం ఒకే రోజు బిజెపి నాయకులు, యువతతో కలిసి రెండు వందల విఘ్నేశ్వర మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. గణేష్ మండపాలను సందర్శించాలంటూ యువత కోరిన మేరకు బండి సంజయ్ గల్లీ గల్లీకి వెళ్లి స్థానిక యువతతోపాటు వివిధ సంఘాలు, వ్యాపార సంఘాల ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడికి పూజలు నిర్వహించారు. గల్లీగల్లీలోకి ఎంపీ వాహనం వెళ్లడం కష్టసాధ్యం కావడానికి తోడు సమయాభావం వల్ల స్థానిక యువత బైక్ లపై ఎక్కి కాపువాడ, గాంధీ రోడ్, బోయివాడ, భగత్ సింగ్ చౌక్, బొమ్మకల్, క్రిష్ణా నగర్, ప్రియదర్శిని నగర్, మారుతి నగర్, కిసాన నగర్ చౌరస్తా ఏరియాలో పర్యటించారు. ఆయా బస్తీలు, కాలనీల్లోని గల్లీగల్లీకి తిరుగుతూ గణేష్ మండపాల వద్దకు వెళ్లి గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత బండి సంజయ్ వెంట రాగా వారితో కలిసి కలియ తిరిగారు. ఉదయం ప్రారంభమైన గణేష్ మండపాల సందర్శన రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగనుంది. సాయంత్రం 6 గంటల సమయానికి దాదాపు 200కు పైగా గణేష్ మండపాలను బండి సంజయ్ సందర్శించారు. ఒకవైపు గణనాథులను దర్శించుకుంటూనే మరోవైపు యువతతో కలిసి సెల్ఫీలు దిగుతూ... స్థానికుల సమస్యలు వింటూ.. వాటి పరిష్కారానికి భరోసానిస్తూ ముందుకు సాగారు. రాత్రి పొద్దు పోయే వరకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ వార్డుల్లో బండి సంజయ్ పర్యటనను కొనసాగించేలా ఈరోజు షెడ్యూల్ రూపొందించారు. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 10 డివిజన్లలో సుడిగాలి పర్యటన చేసిన బండి సంజయ్ రాత్రి పొద్దు పోయే వరకు మరో 6 డివిజన్లలో పర్యటించి మరో వంద గణేష్ మండపాలను సందర్శించేలా షెడ్యూల్ రూపొందించడం గమనార్హం.




## హామీలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు కమలాకర్

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః గత పదేళ్లుగా ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు మేకల కమలాకర్ విమర్శించారు. సోమవారం స్థానిక ప్రెస్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అనేకమైన వాగ్దానాలిచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను దగా చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. 2018 ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ప్రతి ఒక్కరికి ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి హామీనిచ్చిన కెసిఆర్, కనీసం నిరుపేద విద్యార్థులకు కనీసం పీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను కూడా అందించలేదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల పేరిట బిఆర్ఎస్ కార్యకర్తలకే ప్రయోజనం కల్పించడమే తప్ప అర్హులైన నిరుపేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తూ అర్హులైన వారికి ప్రయోజనం కల్పించాలని కమలాకర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐఎఫ్‌బి నాయకులు వరి బాబు, వడ్లూరి చందు, నల్ల రాజ్ కుమార్, ఏనుగుల వినయ్, నక్క జోయల్, గుగ్గిళ్ళ జగదీష్, వినయ్, కొప్పు ఉమేష్ చంద్ర, రాంపల్లి శివమణి, తిరుమల్, రాజ్ కుమార్, బండ వేణు, టేకుమల్ల వంశీ బాబు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ..

## టిడిపి శాంతియుత ప్రదర్శన.. జగన్ దిష్టిబొమ్మ దహనం



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును జగన్ సర్కార్ అక్రమంగా, కుట్రపూరితంగా అరెస్టు చేశారని పేర్కొంటూ టిడిపి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్ వద్ద తెలుగుదేశం పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ గంగాధర కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ని సైకో జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్టు చేయించిందన్నారు. చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా జైలు నుండి విడుదల కావాలని, తిరిగి ప్రజాక్షేత్రంలోకొచ్చి జగన్ చేస్తున్న అరాచక పాలన, కుట్రలు, కుతంత్రాల గురించి ప్రజలకు తెలియజేయాలని ఆకాంక్షించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కూడా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఐటి ఉద్యోగులు మొదలుకొని జిహెచ్ఎంసి పరిధిలోని హైదరాబాద్ చుట్టుపక్కల 40 నియోజకవర్గాల్లోని ప్రజలు నిరసన తెలుపుతూ సంఘీ భావం తెలుపుతున్నారన్నారు. ప్రజలు నిరసన తెలిపితే కేసీఆర్ కు భయం పట్టుకుందని, వారి పట్ల పోలీసు నిర్బంధం ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. బాబు అరెస్టు ప్రభావం తెలంగాణలో ఉంటుందని రాజకీయాలు పక్కనపెట్టి కేసీఆర్ స్పందిస్తే ప్రజాస్వామ్యానికి, బిఆర్ఎస్ పార్టీకి మంచిదన్నారు. వెంటనే చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు , ఎన్ని అడ్డంకులు జగన్ ప్రభుత్వం కల్పించిన తెలుగుదేశం పార్టీ భయపడదని, ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఈ ప్రజా ఉద్యమంలో జగన్ ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెర సత్యం, మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎడ్ల వెంకటయ్య, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, తీగుట్ల రమేష్ , ఐ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రవెల్లి రవీందర్, తెలుగు యువత కార్యదర్శి ఎర్రవెల్లి వినీత్, పార్లమెంట్ కార్యదర్శి పెరుమళ్ళ సతీష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రోడ్డ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి హయగ్రీవ చారి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వక కార్యదర్శి సాయి ల రాజమల్లయ్య, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోల్మాల సదానందం, పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బసాలత్ ఖాన్, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తాటికొండ శేఖర్, మహిళా నాయకురాలు, గంగాధర శోభ, అనవేని రజిత, సర్దార్ జోగేంద్ర సింగ్, మేకల రాజమల్లు, తుంగ బాబు,ఎస్.కె సమీర్, ఎస్కే నజీర్ , గంగాధర విక్రం, కంకటి శేఖర్, బ్రహ్మాచారి, నరేంద్ర దత్తు, సాన రామేశ్వర రెడ్డి, దయ్యాల మల్లయ్య, జాడి కనకయ్య, అధిక సంఖ్యలో మహిళా నాయకురాలు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## రాహుల్‌గాంధీ గురించి మాట్లాడే నైతికత అసదుద్దీన్‌కు లేదు

### పాతబస్తీని విడిచి పోటీ చేసే దమ్ము అసద్‌కుందా..?

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజిద్‌ఖాన్

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతికత ఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీకి లేదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజిద్‌ఖాన్ వ్యాఖ్యానించారు. రాహుల్‌ను పాతబస్తీ నుంచి పోటీ చేయాలని సవాల్ విసిరిన ఓవైసికి అదే పాతబస్తీని విడిచి వేరే నియోజకవర్గంలో పోటీ చేసే దమ్ముందా అని సవాల్ విసిరారు. సోమవారం సిరిసిల్లలో మాజిద్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఓవైసి కుటుంబాలు చేసింది ఏమీ లేదన్నారు. పాత బస్తీలో మతకల్లాలు సృష్టిస్తూ, అక్కడ నివసించే మైనారిటీ సోదరుల్లో మతపరమైన విద్వేషాలు సృష్టిస్తూ పబ్బం గడుపుకోవడమే ఓవైసి సోదరులు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే వారికి వంత పాడుతూ దిగ జారుడు రాజకీయాలకు పాల్పడే ఓవైసిలకు రాహుల్ గాంధీ గురించి మాట్లాడే కనీస అర్హత లేదన్నారు. ఎంఐఎం పార్టీ బిఆర్ఎస్, బిజెపిలతో లోపాయికార ఒప్పందాలు చేసుకుని వాటికి బిటీంగా వ్యవహరిస్తోంది నిజం కాదా..? అని మాజిద్ ఖాన్ ప్రశ్నించారు. ఆ పార్టీలకు తొత్తుగా వ్యవహరిస్తూ మైనార్టీ ఓటు బ్యాంకు ఉన్న దగ్గర పోటీ చేస్తూ కాంగ్రెస్ పార్టీని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. మరొకసారి కాంగ్రెస్ పార్టీ పైన, రాహుల్ గాంధీ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే రోడ్డుమీద తిరగనివ్వబోమని హెచ్చరించారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, డిసిపిలకు ఫిర్యాదు



మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః సిబిఎస్ఇ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న గ్రీన్ వుడ్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ రాజుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. గ్రీన్ వుడ్ పాఠశాలలో విద్యార్థులకు చదువు , సీబీఎస్ఈ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ గత రెండు రోజులుగా పాఠశాల ప్రధాన ద్వారం ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతో కలిసి ధర్నా చేశారు, అనంతరం మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), మంచిర్యాల డిసిపి కి ఫిర్యాదు చేసి తమ ఆవేదనను వ్యక్తం చేసారు, ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ సీబీఎస్ఈ పేరుతో అడ్మిషన్లు చేయించుకున్నారని, సెంట్రల్ సిలబస్ పుస్తకాలు, స్టేట్ సిలబస్ పుస్తకాలు రెండు తీసుకోవాలంటూ ఒత్తిడి చేశారని, నాన్ లోకల్ ఫ్యాకల్టీ ఉంటుందని నమ్మ పలికి మమ్మల్ని మోసం చేశారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు, పాఠశాలలో పేరెంట్స్ కమిటీ లేదంటూ ఫీజులు స్ట్రక్చర్ ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని స్థానిక విద్యార్థి సంఘ నాయకులు,టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది, దీనిపై జిల్లా అదనపు కలెక్టర్ స్పందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

### మోడీ పర్యటనకు ముందే ఇచ్చిన

# హామీలను అమలు చేయాలి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనకు వచ్చే ముందు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం, నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంపై ప్రధానమంత్రి నిర్ణయాన్ని వెల్లడించాలన్నారు. మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ కు 42 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రకటించిన ప్రధాని తెలంగాణను ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల సాధన తర్వాత తొలిసారి నిజామాబాదు కు వచ్చిన కల్వకుంట్ల కవితకు బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఐటిఐ గ్రౌండ్ నుంచి కలెక్టర్ గ్రౌండ్ వరకు జరిగిన భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూమహిళా బిల్లు ఆమోదం పొంది ప్రపంచంలో ఇతర దేశాల సరసన భారతదేశం నిలబడిందంటే అందుకు బిఆర్ఎస్ పార్టీయే కారణమని స్పష్టం చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ పార్లమెంటులో మహిళా బిల్లును ప్రవేశపెట్టడం మర్చిపోయిందని, వాళ్లను బిఆర్ఎస్ పార్టీ నిద్రలేపిందని వ్యాఖ్యానించారు. ఈ బిల్లు పై కాంగ్రెస్ పార్టీ కూడా తప్పనిసరిగా మాట్లాడే పరిస్థితిని బీఆర్ఎస్ తీసుకొచ్చిందన్నారు. ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతోందని, 20 ఏళ్ల కింద కాంగ్రెస్‌కు ఆ తెలివి ఉంటే అప్పుడే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు న్యాయం జరిగేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌కు ఆ ఆలోచన లేదని, అధికారం కోల్పోయిన తర్వాత బిసిలు గుర్తుకొచ్చారని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగితే అన్ని వర్గాలు బాగుపడతాయన్నది కెసిఆర్ స్వప్నమని కవిత తెలిపారు.తెలంగాణలో

### అధికారంలో ఉన్నప్పుడు

### కాంగ్రెస్‌కు ఓబిసిలు గుర్తుకురాలేదా..?

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చి, కెసిఆర్ సిఎంగా మూడో సారి ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో గత పది ఏళ్లుగా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పరిపాలిస్తుందని, తమ పార్టీ పాలనలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని, ఒక చిన్న గొడవ కూడా జరగలేదన్నారు. దేశంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నా కూడా తెలంగాణలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయి కాబట్టే రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని, తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయని కవిత వివరించారు. అభివృద్ధి ఒకటే కాదు ప్రజలకు ఆత్మగౌరవం ఉండాలన్న ఆలోచన తమ పార్టీదని, అందుకే సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా మార్కెట్ కమిటీల పదవుల్లో మహిళలకు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రతి ఒక్క వర్గం గురించి ఆలోచన చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఇవన్నీ చేస్తుంటే ఏమి చేయని కాంగ్రెస్ పార్టీ వచ్చి తామే అధికారంలోకి వస్తామని అంటుంటే నవ్వాలో ఏడవాలో అర్థం అవడం లేదని కవిత ఎద్దేవా చేశారు. అందరి గురించి ఆలోచించే నాయకుడు కేసీఆర్ ను కడుపులో పెట్టుకోవాలని కోరారు. నిజామాబాద్ లో ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా అద్భుతంగా పనిచేస్తున్నారని, ఆయనను మరొకసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో ఎక్కడ నిర్లక్ష్యం చేయడం లేదని ఆయన అన్నారు. నగర ప్రజలు రెండుసార్లు తనను భారీ మెజారిటీతో గెలిపించి నగర అభివృద్ధికి కృషి చేసే భాగ్యం కలిగించారన్నారు. నగర ప్రజలు తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగరంలోని 60 డివిజన్ల కార్పొరేటర్లు నూడ డైరెక్టర్లు, వివిధ సంఘాలకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను ముమ్మరం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్)ః ఎన్నికల సన్నద్ధతలో భాగంగా చేపడుతున్న ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల నిర్వహణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, తుది ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల గుర్తింపుతో పాటు నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ సామాగ్రి పంపిణీ, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించి ఆన్లైన్, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి, ఈ నెల 27 వ తేదీలోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని గడువు విధించారు. క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన సిబ్బంది నుండి తక్షణమే వివరాలు తెప్పించుకుని, ఏ ఒక్క దరఖాస్తు సైతం పెండింగ్లో ఉండకుండా అన్నింటిని గడువు తేదీ లోపు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, ఎస్.ఎస్.ఆర్ లో భాగంగా గత 2023 జూలై 16 వ తేదీ నుండి మొదలుకుని తుది గడువు వరకు జిల్లాలో మొత్తం 86444 దరఖాస్తులు రాగా, వాటిని వెంటదివెంట పరిష్కరించామని, పెండింగ్లో ఉన్న 13 వేల దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని సీఈఓ దృష్టికి తెచ్చారు. నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్ పరిధిలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున అదనపు సిబ్బందిని నియమించి అప్లోడ్ చేయిస్తున్నామని అన్నారు. కాగా, పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి నీటి వసతి, టాయిలెట్స్, విద్యుత్, ర్యాంపులు వంటి వసతులను పరిశీలించాలని సీఈఓ సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తప్పనిసరిగా మహిళా ఓటర్ల కోసం ఐదు పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, అలాగే యువ ఓటర్లు, దివ్యాంగుల కోసం ఒక పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలన్నారు. ఒకే ఇంట్లో ఆరుగురు అంతకంటే





ఎక్కువసంఖ్యలో ఓటర్లు ఉన్నట్లయితే క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరిపి ఇంటి నెంబరు, ఇతర వివరాలను తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అదేవిధంగా ఓటరు జాబితా నుండి తొలగించిన పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించాలని, తుది ఓటరు జాబితాలో ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పిదాలకు ఆస్కారం ఉండకూడదని హితవు పలికారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ.ఆర్.ఓల స్థాయిలో ప్రతి వారం క్రమం తప్పకుండా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల గురించి తెలియజేయాలని, వారి నుండి వచ్చే అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సీఈఓ సూచించారు. గత 2018 ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, అలాంటి పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి, ఈ.ఆర్.ఓల స్థాయిలో నియమించుకోవాలని అనుమతించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, నోడల్ అధికారి సింహాచలం, ఈ.ఆర్.ఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అన్నదానం



బోధన్ సెప్టెంబర్ 25(మనం న్యూస్): బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ చత్రపతి గణేష్ మండపం వద్ద ఎమ్మెల్యే షకీల్ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానం సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్,బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు రవీందర్ యాదవ్,హనుమాన్ మందిర్ ఛైర్మన్ అశోక్ రెడ్డి,కౌన్సిలర్ ధూప్ సింగ్,నాయకులు రవిశంకర్ గౌడ్,ప్రవీణ్ జాదవ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్ విద్యార్థి అదృశ్యం



బోధన్ సెప్టెంబర్ 25,(మనం న్యూస్) ప్రభుత్వ వసతి గృహం నుండి పాఠశాలకు వెళ్ళిన విద్యార్థి కనిపించకుం డాపోయాడు. పట్టణ పోలీసులకు ఫిర్యాదు అందగా వారు తెలిపిన వివరాల ప్రకారం... మద్నూర్ మండలం కోడిచెర గ్రామానికి చెందిన గాయి చోడి గంగాధర్ కుమారుడు బాలాజీ(14) 7వ తరగతి చదువుతున్నాడు.ఈ నెల 23న బోధన్ ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహం నుండి ఉదయం సహ విద్యార్థులతో కలిసి బోధన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని పాఠశాలకు వెళ్ళాడు.ప్రార్థన ఆనంతరం క్లాసు టీచర్ ఫోన్ తో తన తల్లికి ఫోన్ చేయగా బాలుని తల్లి ఫోన్ తియలేదు. సాయంత్రం స్కూల్ ముగిసిన తరువాత బాలాజీ తప్ప మిగిలిన విద్యార్థులందరూ వసతి గృహనికి తిరిగి వచ్చారు.బాలాజీ కోసం స్కూల్ లో వెతుకగా అతని స్కూల్ బ్యాగ్ లబించిందని, చుట్టుపక్కల వెతికినా ఎలాంటి ఆచూకి లభించలేదని ఎస్సి బాలుర వసతిగృహ వార్డెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వార్డెన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పట్టణ సిఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన దేవక్క పేట్ యువకులు



భీంగల్ సెప్టెంబర్ 25:( మనం న్యూస్): భీంగల్ మండలం దేవక్కపేట్ గ్రామానికి చెందిన యువకులు సోమవారం రోజున ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వాన్ని బలపరచి, కాంగ్రెస్ పార్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ముత్యాల సునీల్ కుమార్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చేరినవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.